# యువ వెలుగు

యువ వెలుగు - ప్రజల వెలుగు | PRGI:- TGTEL/26/A6429 | తెలుగు దిన పత్రిక

www.yuvavelugu.com | Epaper.yuvavelugu.com | yuvavelugu tv

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : పి.మహేష్ గౌడ్ సంపుటి : 1 సంచిక : 15 గురువారం, సెప్టెంబర్ 17, 2026 , పేజీలు - 04 వెల: 2/-



యువ వెలుగు

తెలుగు దిన పత్రికలో పని చేయుటకు

రిపోర్టర్లు కావలెను

PRESS

మండలం | నియోజకవర్గం | జిల్లా

వారీగా రిపోర్టర్లు కావలెను

9908 502 602


## హైదరాబాద్‌ను నాలెడ్జ్ హబ్‌గా

# తీర్చిదిద్దుతున్నాం

- మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవం వరకు మూసీ పునరుజ్జీవనం
- పెట్టుబడులకు అన్నిరకాలుగా సహకరిస్తాం..





**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** హైదరాబాద్‌ను పర్యాటకంగానే కాకుండా నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, వీ×ు, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తమ ఆఫ్ షోర్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయని సీఎం తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పుకొచ్చారు. ఈరోజు (బుధవారం) అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డితో సింగపూర్ వాణిజ్య - పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇంధన వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో వారు చర్చించారు.తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ ప్రతినిధులు తెలిపారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్స్ సిటీ అభివృద్ధి అంశాలను సింగపూర్ ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిదశలో మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం చేపట్టనున్నట్లు వివరించారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పాటు, రాత్రి వేళా.. రాబడి పెంచేలా (నైట్ ఎకానమీ) ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని సింగపూర్ ప్రతినిధులను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పెట్టుబడులకు అన్నిరకాలుగా సహకరిస్తాం..రాష్ట్రంలో పెట్టుబడులకు అన్నిరకాలుగా తమ ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పెట్టుబడులపై సానుకూలంగా సింగపూర్ ప్రతినిధులు స్పందించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులను ఫ్యూచర్ సిటీలో డిసెంబర్‌లో నిర్వహించే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, కాన్సుల్ - జనరల్ విలియం చిక్, ఇతర సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు

# ఉపరాష్ట్రపతి



**హైదరాబాద్ :** విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరే డ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టె ంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్య క్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్య క్రమాలు కూడా నిర్వహించనున్నారు.ఇదే సమ యంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహి స్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సల హాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరి ంచనున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహించగా. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.

## తిరుమలలో ముఖ్యమంత్రి చంద్రబాబు

# రెండో రోజు పర్యటన



**తిరుమల:** తిరుమలలో ముఖ్యమంత్రి చంద్రబాబు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. తొలుత వైకుంఠం క్యూకా ంప్లెక్స్ వద్ద పిలిగ్రిమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభించారు. ఈవీ బస్సులు ప్రారంభించనున్న సీఎం: అనంతరం తిరుమలలో సీఎం చంద్రబాబు ఉచిత ధర్మ రథం బస్సులను ప్రారంభించారు. రిలయన్స్, భారత్ బయోటెక్ సంస్థలు ఈవీ బస్సులను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా అందించాయి. ఈ ఈవీ బస్సులను నారాయణ గిరి ఉద్యానవనాల వద్ద సీఎం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు బస్సులో కొద్ది దూరం ప్రయాణించారు. నారాయణగిరి ఉద్యానవనాల నుంచి ఎస్వీ మ్యూజియం వరకు బస్సులో ఆయన ప్రయాణం సాగింది. ఆ తర్వాత టీటీడీ ఆధునికీకరించిన ఎస్వీ మ్యూజియాన్ని చంద్రబాబు ప్రారంభించారు. మ్యూజియంలో జీ౦3 అంతస్తులు, 19 గ్యాలరీలు, 14 వేల కళాఖండాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఈవో రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. తిరుమల విశిష్టతను భక్తులు తిలకించేలా శ్రీవారి నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు త్రీడీ వీడియో ప్రదర్శన కోసం సెంటర్? ఏర్పాటు చేశారు. మంత్రులు ఆనం, అనగానితో కలిసి సీఎం ఎక్స్‌పీరియన్స్ కేంద్రాన్ని దర్శించారు. వర్చువల్ రియాలిటీలోనూ తిరుమల దర్శన్‌ను సీఎం చంద్రబాబు తిలకించారు.

### వాయు కాలుష్యంతో 'బలవన్మరణం' ఆలోచనలు రెట్టింపు



రోజురోజుకి పెరిగిపోతున్న వాయు కాలుష్యం కారణంగా బలవన్మరణానికి పాల్పడే ఆలోచనలు పెరుగుతున్నాయని ఓ తాజా అధ్యయనం వెల్లడించింది. గాలిలోని సూక్ష్మ ధూళి కణాలు నైట్రోజన్ డయాక్సైడ్‌వల్లనే అత్యధిక ముప్పు పొంచి ఉందని తెలిపింది. వాయు కాలుష్య కారకాలకు గురికావడం వల్ల బలవన్మరణాల రేటు పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. యూకేలోని క్వీన్స్ యూనివర్శిటీ బెల్ఫాస్ట్‌కు చెందిన పరిశోధనా బృందం ఈ అధ్యయనాన్ని నిర్వహించింది. వాయు కాలుష్యం బలవన్మరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై పరిశీలించిన 29 అధ్యయన ఫలితాలను ఈ బృందం లోతుగా విశ్లేషించింది. తాజాగా 'జర్నల్ ఆఫ్ ఎపిడెమియాలజీ అండ్ కమ్యూనిటీ హెల్త్' అనే వైద్య పత్రికలో ఈ వివరాలు ప్రచురితమయ్యాయి. అయితే, బలవన్మరణ నివారణ వ్యూహాల్లో పర్యావరణ మార్పులను ప్రధాన కారకాలుగా పరిగణించాల్సిన ఉందని పరిశోధకులు తెలిపారు.

## కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ..

# 30 రోజుల్లో నివేదిక:

- ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆరోపణ
- నెల రోజుల్లో విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచన
- ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతామని సీఎం ప్రకటన
- కల్వకుంట్ల కుటుంబానికి 439 ఎకరాలు ఉన్నాయని వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. బుధవారం శాసనసభలో మాట్లాడిన ఆయన, ఈ విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.కేసీఆర్‌కు 700 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే, దాన్ని నిరుపేదలకు పంచిపెడతామని సభలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ కుటుంబానికి సిద్దిపేటలో 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో కల్వకుంట్ల కుటుంబానికి మొత్తం 439 ఎకరాల భూమి ఉందని ఆయన పేర్కొన్నారు. జోగినపల్లి సంతోష్ కుమార్ కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్ రావుకు 52 ఎకరాలు, కొండల్ రావుకు 48 ఎకరాల భూమి ఉందని వెల్లడించారు. కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్‌పై తాను బాంబులు ఎందుకు వేస్తానని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. నేనేమైనా బిన్ లాడెన్‌నా అని ఆయన ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు.

## ఇంధన పొదుపుతో దేశానికి

# మరింత భద్రత



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:** ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి సారించాలని తెలిపారు. (బుధవారం) ఉదయం హెచ్‌ఐసీసీ నోవాటెల్ హోటల్‌లో జరిగిన - ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ నిర్వహించే 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026' కార్యక్రమానికి భట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్పత్తి చేసే విద్యుత్ కంటే అవసరం లేకుండా పొదుపు చేసే విద్యుత్ యూనిటే చౌకైనదని చెప్పుకొచ్చారు. ఇంధన సామర్థ్యాన్ని కేవలం పర్యావరణ బాధ్యతగా చూడొద్దని.. ఇంధన సామర్థ్యం ఆర్థిక పోటీతత్వాన్ని పెంచే వ్యూహమని తెలిపారు. మెరుగైన మోటార్లు, శీతలీకరణ వ్యవస్థలతో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని డిప్యూటీ సీఎం సూచించారు. స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌తో విద్యుత్ వృథాను అరికట్టాలన్నారు. ప్రతి మెగావాట్ విద్యుత్ డిమాండ్ తగ్గితే విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుందన్నారు. పరిశ్రమలు, తయారీ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు మరింత విద్యుత్ అవసరమని వెల్లడించారు. తక్కువ పీక్ డిమాండ్‌తో విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్‌పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. ఇంధన పొదుపుతో దేశానికి మరింత ఇంధన భద్రత ఏర్పడుతుందని చెప్పారు.

## తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం కోసం

# టెండర్లు పిలిచాం



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు (బుధవారం) ప్రారంభమయ్యాయి. తహసీ ల్దార్ కార్యాల యాల గురించి సభలో చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారు. చాలా చోట్ల తహసీల్దార్ కార్యాల యాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని ప్రస్తావించారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.640 కోట్లతో కొత్త ఎమ్మార్వో భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే తహసీల్దార్ కార్యాలయాలను నిర్మించడం కోసం టెండర్లు పిలిచామని చెప్పుకొచ్చారు. అవసరమైన ప్రాంతాల్లో ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలను నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లో నిర్మాణంలోని కార్యాలయాన్ని త్వరగా నిర్మించి ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## టైర్-2 నగరాల్లో ఐటీ టవర్లు కూడా

# ఏర్పాటు చేశాం




**న్యూఢిల్లీ:** భారత నగరాలను ప్రజల కోసం ఎలా ఉపయో గించుకోవాలనే అంశంపై న్యూఢిల్లీలో జనాగ్ర హ నిర్వహించిన 'షెహెరోన్ పే చర్చ'లో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో ఉన్న భారత్‌ఎక్స్‌పీరియెన్షి యల్ సెంటర్‌ను కేటీఆర్ సందర్శించారు. ప్రజా ప్రయోజనం కోసం ఏఐ పరిష్కారాలపై పని చేస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులతో కేటీఆర్ మాట్లాడారు. ఎ ార్లమెంటేరియన్లు మహువా మాజీ, ఎస్ నిరంజన్ రెడ్డి, జనాగ్రహ సీఈవో శ్రీకాంత్ విశ్వనాథన్‌లతో జరిగినప్యానెల్ చర్చలో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో అనుసరించిన ఉత్తమ విధానాలు, పద్ధతుల గురించి కేటీఆర్ మాట్లాడారు. నగర పాలక సంస్థలకు నిధుల లభ్యత అనేది ఒక పెద్ద చాలెంజ్ అని... మన నగరాలను వేధిస్తున్న సమస్యలను పరిష్కరించడానికి వినూత్నమైన, అందరినీ కలుపుకుపోయే పరిష్కారాలు అవసరమని ఈ సందర్భంగా కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌పై భారాన్ని తగ్గించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రాజెక్టుల గురించి కేటీఆర్ వివరించారు. ప్రతీ జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం వంటి కొన్నికార్యక్రమాలను మా ప్రభుత్వం చేపట్టింది.. అదేవిధంగా అనేక ద్వితీయ శ్రేణి (టైర్-2) నగరాల్లో ఐటీ టవర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పట్టణ రవాణా, ప్రజా రవాణ వ్యవస్థల గురించి కేటీఆర్ మాట్లాడుతూ.. హై స్పీడ్ రైలు నెటవర్క్‌లను మెరుగుపరచడంపై ప్రభుత్వాలు దృష్టి సారిస్తే, అది పెద్ద నగరాలపై భారాన్ని తగ్గించడంలో తప్పకుండా సహాయపడుతుందని పేర్కొన్నారు. రాబోయే దశాబ్ధంలోనే ఈ ప్రక్రియ మొదలవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# వృద్ధ మహిళ హత్య కేసులో భార్యాభర్తలిద్దరూ అరెస్ట్

**జనగామ జిల్లా:** దేవరుప్పుల మండలం,కడవెండి గ్రామంలో వృద్ధ మహిళ అనుమానాస్పద మృతి ఘటనకు సంబంధించి పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం మృతురాలు ఉపేంద్ర (వయస్సు వివరాలు దర్యాప్తులో నిర్ధారించవలసి ఉంది).ఆమె తన కుమారుడు పెందొట వెంకటేశ్వర్లు, తా/హాసోమనర్సయ్య,వయస్సు 54 సంవత్సరాలు,వృత్తి:గోల్డ్ వర్క్, ప్రస్తుతం కడవెండి గ్రామంలో నివసిస్తున్న ఇంటికి సుమారు నాలుగు నెలల క్రితం వచ్చినట్లు సమాచారం.కుటుంబంలో తరచుగా జరుగుతున్న గొడవలు, మృతురాలి పట్ల ఉన్న విభేదాల నేపథ్యంలో 08.09.2026 రాత్రి వెంకటేశ్వర్లు,అతని భార్య పెందొట వనిత, ఔ/శీ వెంకటేశ్వర్లు, వయస్సు 31 సంవత్సరాలు మృతురాలిపై దాడి చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.అనంతరం ఆమె మృతి చెందినట్లు నిందితులు పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం.మృతురాలి మరణాన్ని అనారోగ్యం కారణంగా జరిగినట్లుగా చూపించి అంత్యక్రియలు నిర్వహించేందుకు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చినట్లు విచారణలో వెల్లడైంది.అయితే మృతురాలి శరీరంపై గాయాల గుర్తులు కనిపించడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామకు తరలించారు.తదుపరి, పోస్టుమార్టం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తాయనే భయంతో నిందితులు




కడవెండి గ్రామ సర్పంచ్ బషిపాక రాములును సంప్రదించి జరిగిన విషయాన్ని వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు.సర్పంచ్ ఇద్దరు నిందితులను పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అప్పగించగా, నిందితులు పోలీసుల ఎదుట తమకు తెలిసిన విషయాలను వెల్లడించారు.తర్వాత పాలకుర్తి సిఐ భరత్ సుమన్ వారిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం జనగామ కోర్టు యందు హాజరు పరిచారు.ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల ఎస్సై సృజన్ కుమార్,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థినికి ఎంబీబీఎస్ సీటు

**'మా అమ్మ నాన్న ఫౌండేషన్' ఆధ్వర్యంలో నవ్యశ్రీకి ఘన సన్మానం**



**ముధోల్(లోకేశ్వరం), సెప్టెంబర్ 16 :** ప్రభుత్వ పాఠశాలలో చదివి, పట్టుదలతో శ్రమించి ఎంబీబీఎస్ సీటు సాధించిన అర్ష నవ్యశ్రీ ని 'మా అమ్మ నాన్న ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామానికి చెందిన అర్ష ఇందిర – సాయన్న దంపతుల కుమార్తె అయిన నవ్యశ్రీ ప్రభుత్వ బడిలో చదువుకుని వైద్య సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తమవుతోంది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు ఆమెను శాలువాతో సత్కరించి అభినందించరు.ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ యం. ఆంజనేయులు, లవిజయ డైరీ ఫీల్డ్ సూపర్‌వైజర్ దండే రమేష్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత విద్యార్థిని ఎంతో కష్టపడి మెడిసిన్ సీటు సాధించడం గర్వకారణమన్నారు. ఎంబీబీఎస్ పూర్తయిన తర్వాత పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని, కన్నతల్లిదండ్రులను దైవంగా చూసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఇంద్రకరణ్ రెడ్డి, శేఖర్ రెడ్డి, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

# హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి: నిర్మల్ జిల్లా అంబేడ్కర్ యువజన సంఘం డిమాండ్

**ముధోల్ (నిర్మల్ టౌన్), సెప్టెంబర్ 16**

భారత రత్న,బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్‌పై సామాజిక మాధ్యమాల వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ, ఆయనను కించపరిచేలా పోస్టులు పెట్టిన హమారా ప్రసాద్‌పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లాలోని అన్ని మండలాల నాయకులు, సభ్యులతో కలిసి నిర్మల్‌లో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ మాట్లాడుతూ.. సమాజంలో గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మహనీయుడిపై హమారా ప్రసాద్ నిరంతరం సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం సాగిస్తున్నారని మండిపడ్డారు. ఈ నెల 18న విడుదల కాబోతున్న 'కల్పిత నాయకుడు' అనే పుస్తకాన్ని ప్రభుత్వం వెంటనే అడ్డుకోవాలని, దానిపై నిషేధం విధించాలని ఆయన కోరారు.అనంతరం నిరసనకారులు హమారా ప్రసాద్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సంఘం నాయకులు కుంటోళ్ల వెంకటస్వామి, కొంతం మురళీధర్, ఎలమల రాజేశ్వర్, ఎలమల ప్రభాకర్, ఆకుల రమేష్, భోజన్న, సందీప్, మసీదు రమేష్, కప్పకంటి సురేష్, నరేందర్, నేపురి సిద్ధార్థ, రావుల వినేందర్, పురుషోత్తం, రాజలింగం, గుండా




సతీష్, భూమేష్, బత్తుల రాజు, సంపత్, దినేష్, వినోద్, గంగాధర్,డప్పు కళాకారుడు దరువు భోజన్న,జిల్లా,మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# బాసర రేణుకాపూర్ ఆలయ పునర్నిర్మాణానికి దంపతుల భారీ విరాళం

**ముధోల్(బాసర),సెప్టెంబర్ 16**



ఆధ్యాత్మికతతో పాటు సామాజిక సేవా నిరతిని చాటుకుంటూ నిజామాబాద్‌కు చెందిన చెరుకుల శ్రావణి,నవీన్‌గౌడ్ దంపతులు బాసర రేణుకాపూర్ ఆలయ పునర్నిర్మాణానికి ఉదారంగా భారీ విరాళాన్ని ప్రకటించారు. ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం వారు రూ. 60 వేల నగదు విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు సుకేష్ రావుకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ...ఆలయ నిర్మాణ పనులు విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు.రానున్న రోజుల్లో భవన నిర్మాణంలో కీలకమైన స్లాబ్ వేసే సమయానికి మరో రూ.40 వేల ఆర్థిక సహాయాన్ని కూడా అందిస్తామని వారు కమిటీకి హామీ ఇచ్చారు. ఆలయ పునర్నిర్మాణానికి ముందడుగు వేసి ఆర్థిక చేయూతనిచ్చిన శ్రావణి, నవీన్‌గౌడ్ దంపతుల నిబద్ధతను మరియు దాతృత్వాన్ని ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం దాత దంపతులను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

# గోడ్సరా సబ్ సెంటర్‌లో సూపర్‌వైజర్ సుగుణ తనిఖీ




**ముధోల్(కుబీర్),సెప్టెంబర్ 16** మండలం పరిధిలోని గోడ్సరా ఉప ఆరోగ్య కేంద్రాన్ని (సబ్ సెంటర్) సూపర్‌వైజర్ సుగుణ బుధవారం రోజున సందర్శించి, తనిఖీలు చేపట్టారు. కేంద్రంలో రికార్డులను పరిశీలించడంతో పాటు రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల్లోని రోగుల ఆరోగ్య పరిస్థితులపై వైద్య సిబ్బంది నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. వివిధ రకాల వ్యాధుల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వారికి పౌష్టికాహార ప్రాధాన్యతను వివరించాలని పేర్కొన్నారు. ప్రజల్లో వ్యాధులను తొలిదశలోనే గుర్తించి, వారికి అవసరమైన అత్యవసర వైద్య సేవలు సకాలంలో అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

# మహిళ ఆరోగ్య క్లినిక్ సేవలు అభినందనీయం : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి






**మంచిర్యాల, సెప్టెంబర్ 16 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ కుందారంప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా సందర్శించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు, క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా తీసుకుంటున్న చర్యలు మాతా శిశు సంరక్షణ పై పలు సూచనలు చేశారు.100% గర్భవతుల నమోదు,100% టీకాలు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా నిలువలను,వ్యాక్సిన్ నిలువలను పరిశీలించారు. అన్ని రకాల వ్యాక్సిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. వాతావరణంలో మార్పులు వలన జ్వరాలు,ఇతర వ్యాధులు ప్రబలి అవకాశముంది కావున, ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామపం చాయతీ సర్పంచులు, మండల అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రభావిత గ్రామాలలో వైద్య శిబిరములను ఏర్పాటు చేయాలి అని ఆదేశించారు.రెసిడెన్షియల్ పాఠశాలలో,ఆశ్రమ పాఠశాలలు సందర్శించి పిల్లలకు పరీక్షలు చేయాలని ఆదేశించారు. ఈ వారంలో పోషణ అభియాన్ కార్యక్రమము, ప్రపంచ రోగి భద్రత దినోత్సవాల సందర్భంగా రోగులు, వైద్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది ద్వారా అందిస్తున్న సేవల పైన సంతృప్తి వ్యక్తం చేశారు. రోజువారీగా ఈ ఔషధి కార్యక్రమం, టెలి మానస్ కార్యక్రమాలు, మానసిక ఆరోగ్యం పైన అవగాహన కలిగించాలి అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న మహిళ ఆరోగ్య క్లినిక్లను పరిశీలించారు.అన్ని రకాల అత్యవసర మందులు పాము కాటు, కుక్క కాటు సంబంధించినవి అందుబాటులో ఉంచుకోవాలి అన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ వైద్య సేవలను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, హెచ్ఈఓ రాంబాబు, వైద్యులు డాక్టర్ రవి,భారతి, జయమ్మ, నాగమణి, మక్బూల్ సాదిక్, రవి, రఫీక్ పాల్గొన్నారు.

# నూతన సీఐ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..




**జనగామ జిల్లా:**నూతనంగా పాలకుర్తి సీఐగా బాధ్యతలు స్వీకరించిన భరత్ సుమన్ గారిని దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వాగతం పలికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన దేవరుప్పుల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,మండల NSUI అధ్యక్షుడు కొంగరి ఉమేష్,రామరాజుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతుల సురేష్ తదితరులు.సీఐ తో పాటు దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్ ఉన్నారు.

# హైదరాబాద్‌లో భూగర్భ జలాల డేంజర్ బెల్స్.. భాగ్యనగరంలో నీటి కష్టాలు తప్పవా?



**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్‌లో ఆందోళనకరంగా పడిపోతున్న భూగర్భ జలాలు గతేడాదితో పోలిస్తే సగటున 5 మీటర్ల మేర తగ్గిన నీటిమట్టం 22 శాతం వర్షపాతం లోటు, పెరిగిన వినియోగమే ప్రధాన కారణం కుత్బుల్లాపూర్‌లో ఏకంగా 39 మీటర్లకు పడిపోయిన నీటిమట్టాలు ఈ నెల వర్షాలు లేకుంటే తీవ్ర నీటి కష్టాలు తప్పవని హెచ్చరిక వర్షాకాలం ముగింపు దశకు చేరుకున్నా గ్రేటర్ హైదరాబాద్ వాసులను భూగర్భ జలాల సమస్య తీవ్రంగా వేధిస్తోంది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, మరోవైపు నీటి వినియోగం భారీగా పెరగడంతో భూగర్భ జలాలు అట్టడుగు స్థాయికి పడిపోయాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టు నాటికి సగటు భూగర్భ జలమట్టం ఏకంగా 4.84 మీటర్లు పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. భూగర్భ జలవనరుల శాఖ విశ్లేషణ ప్రకారం.. ఆగస్టు చివరి నాటికి గ్రేటర్ పరిధిలో సాధారణంగా 460 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 360 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 22 శాతం తక్కువ. వర్షపాతం లోటు కారణంగా నగరవాసులు తాగునీరు, ఇతర అవసరాల కోసం బోర్లపై ఎక్కువగా ఆధారపడ్డారు. ఈ రెట్టింపు ప్రభావంతో భూగర్భ జలాలు శరవేగంగా అడుగంటిపోయాయి. గతేడాది ఆగస్టులో సగటున 6.36 మీటర్ల లోతులో లభ్యమైన భూగర్భ జలాలు, ప్రస్తుతం 11.20 మీటర్ల లోతుకు పడిపోయాయి. నగరంలోని చాలా ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ముఖ్యంగా కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, అమీర్‌పేట్, బాచుపల్లి, శేరిలింగంపల్లి, దుండిగల్, రాజేంద్రనగర్, సరూర్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ వంటి కీలక మండలాల్లో భూగర్భ జలాలు 15 నుంచి 20 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు చేరాయి. అత్యంత దారుణంగా కుత్బుల్లాపూర్ మండలంలో నీటిమట్టాలు 39 మీటర్లకు పైగా లోతుకు పడిపోవడం గమనార్హం. గ్రేటర్ పరిధిలోని మొత్తం 73 శాతం ప్రాంతంలో భూగర్భ జలాలు 10 మీటర్ల కంటే దిగువన ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నెలలో భారీ వర్షాలు కురిసి, భూగర్భ జలాలు తిరిగి పుంజుకుంటేనే కొంత ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. లేనిపక్షంలో రానున్న వేసవిలో భాగ్యనగరవాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరిస్తున్నారు. సెప్టెంబర్ వర్షపాతమే హైదరాబాద్ భవిష్యత్ నీటి భద్రతను నిర్ధారిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# నాగోల్ హత్య కేసులో నిందితుడు మంత్రి తుమ్మల అనుచరుడే



**హైదరాబాద్** నాగోల్ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జేకే మహేష్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడే అని తేలింది. ఏ మాత్రం భయం లేకుండా 'ప్రభుత్వ వాహనం' అని బోర్డు ఉన్న కారులో వచ్చి హత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ ఆనంద్‌నగర్ చౌరస్తా సమీపంలో సోమవారం రాత్రి రౌడీషీటర్ మహమ్మద్ నయీమ్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ కేసులో ఇల్లెందుకు చెందిన రౌడీషీటర్ ఉమామహేశ్వర్ అలియాస్ జేకే మహేష్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. మహేష్‌తో పాటు మరో ఐదుగురు ఈ హత్యలో పాల్గొన్నట్లు సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు. అయితే జేకే మహేష్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావువ అనుచరుడే అని తెలిసింది. మంత్రి తుమ్మల కొడుకు యుగంధర్‌కు అనుచరుడిగా ఉంటూ.. రౌడీషీటర్‌గా చలామణీ అవుతున్నాడు. ఇక దీపదాస్ మున్షీ మైనంపల్లి హనుమంతరావు పార్టీలో చేరాడు. కాంగ్రెస్ నాయకుడు మువ్వా విజయ్ బాబుతో కూడా అతనికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, కాంగ్రెస్ నాయకులతో కలిసి రౌడీ రాజకీయాలు చేస్తాడని సమాచారం. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.

# లండన్ కు మీనాక్షి నటరాజన్.. తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్‌గా తమిళనాడు నేత చెల్లకుమార్?




**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా పార్టీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కీలక కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగ ంగా తెలంగాణతో సహా పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌చార్జ్‌లను, అలాగే ఐదారు రాష్ట్రాలకు నూతన పీసీసీ అధ్యక్షులను నియమించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మీనాక్షి నటరాజన్ ఉన్నత విద్య కోసం లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు వెళుతుండటంతో ఆమె స్థానంలో తమిళనాడు సీనియర్ నేత, మాజీ ఎంపీ డాక్టర్ ఎ. చెల్లకుమార్‌ను నియమించే అవకాశం ఉందనే వార్తలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి. మీనాక్షి నటరాజన్ లండన్ లో ఉండే ఈ పది నెలల కాలం ఆమె ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాల్సి రావడంతో, క్రియాశీలకంగా ఉన్న తెలంగాణ బాధ్యతలను మరొక సీనియర్ నేతకు అప్పగించాలని అధిష్ఠానం నిర్ణయించింది.

# 'ఎనిమీ ప్రాపర్టీ'స్ భూముల్లో ఆక్రమణలు - నాలుగెకరాల్లో తాత్కాలిక నిర్మాణాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎనిమీ ప్రాపర్టీస్ భూములను కొందరు అక్రమార్కులు కొద్ది రోజులుగా మెల్లిమెల్లిగా ఆక్రమించుకుంటున్నారు. సమీపంలోనే ఓఆర్ఆర్, ఎకో పార్కు, బుద్వేల్ లేఅవుట్, రేడియల్ రోడ్డు-2 జంక్షన్ రావడంతో ఈ భూములకు భారీగా డిమాండ్ పెరిగింది. ఖాళీగా ఉన్న భూములను కబ్జా చేద్దామని సుమారు నాలుగెకరాల్లో ఏకంగా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. ఫంక్షన్ హాళ్లు, షెడ్లు నిర్మించేందుకు వీలుగా చకచకా పిల్లర్లను వేస్తున్నారు. కళ్లెదురుగా కనిపిస్తున్నా రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సుమారు 1300 ఎకరాలుకొత్వాల్‌గూడలో ఎనిమీ ప్రాపర్టీస్ భూములు సుమారు 1300 ఎకరాల వరకు ఉన్నాయని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇందులో పదుల ఎకరాల్లో దశాబ్దాల క్రితం నుంచి కొందరు రైతులు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని చెబుతున్నారు. ఎనిమీస్ ప్రాపర్టీస్‌ను పరిరక్షించాలంటూ కేంద్ర హోంశాఖ ఆదేశించడంతో ఎనిమిదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, వాటికి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను నిషేధించింది.



సర్వేలు, ఆక్రమణల గుర్తింపుతోనే సరిహైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై రెవెన్యూ అధికారులు ఇటీవలే క్షేత్ర సర్వే చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధుల్లో వందల ఎకరాలున్నాయని, వీటిలో కొన్ని ఎకరాలను రైతులు ఆక్రమించుకోగా వాటి వివరాలను భూ రికార్డుల్లో రెవెన్యూ అధికారులు నమోదు చేశారు. ఎవరైనా ఆక్రమించుకొని ఉంటే ఆక్రమణలు తొలగించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశాలపై అధికారులు రిపోర్టు తయారు చేశారు. కొత్వాల్‌గూడలోని ఎనిమీ ప్రాపర్టీస్ భూముల్లో ఆక్రమణలు కూడా ఈ నివేదికల్లో ఉన్నా, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు జీహెచ్ఎంసీ అనుమతులు లేకుండా ఈ భూముల్లో పెద్ద ఎత్తున నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు ఇటువైపు కూడా రావడం లేదు. దీంతో ఆక్రమణలు ఇంకా అలాగే కొనసాగుతున్నాయి. ఆ జాబితాలో 13 వేల ఎకరాలు1962లో భారత్‌పై చైనా దండయాత్ర, 1965-71 వరకు జరిగిన ఇండో-పాక్ యుద్ధం తర్వాత వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న భారతీయుల్లో వందల మంది దేశాన్ని వదిలేసి వెళ్లిపోయారు. అనంతరం పాకిస్థాన్, చైనా దేశాల్లో స్థిరపడి ఆయా దేశాల పౌరసత్వం తీసుకున్నారు. ఆ సందర్భంలో ఇక్కడున్న వారి ఆస్తులను 'ఎనిమీ ప్రాపర్టీస్' అంటారు. వీటి సంరక్షణ బాధ్యతలను కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా (సెపీ)కి ప్రభుత్వం అప్పగించింది. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో దాదాపు 13 వేల ఎకరాల భూములున్నట్లు కేంద్ర ప్రభుత్వం వద్ద రికార్డులున్నాయి. ప్రస్తుతం ఈ ఆస్తుల్లో 60 శాతం వరకూ ఆక్రమణలకు గురి అవుతున్నాయి. కోర్టుల్లో వివాదాలు కొనసాగుతున్నాయి.

# సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** సెప్టెంబర్ 17న కేంద్రం, రాష్ట్రం వేర్వేరు పేర్లతో కేంద్ర విమోచన వేడుకలకు అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ రాష్ట్రంలో 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహణ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వేడుకలు హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరేడ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరిం చనున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరిం చనున్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.




# టైర్-2 నగరాల్లో ఐటీ టవర్లు కూడా ఏర్పాటు చేశాం.




**హైదరాబాద్ :** భారత నగరాలను ప్రజల కోసం ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై న్యూఢిల్లీలో జనాగ్రహ నిర్వహించిన 'షెహెరోన్ పే చర్చ'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో ఉన్న భారత్ ౼× ఎక్స్‌పీరియెన్షియల్ సెంటర్‌ను కేటీఆర్ సందర్శించారు. ప్రజా ప్రయోజనం కోసం ఏఐ పరిష్కారాలపై పని చేస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులతో కేటీఆర్ మాట్లాడారు. పార్లమెంటేరియన్లు మహువా మాజీ, ఎస్ నిరంజన్ రెడ్డి, జనాగ్రహ సీఈవో శ్రీకాంత్ విశ్వనాథన్‌లతో జరిగినప్యానెల్ చర్చలో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో అనుసరించిన ఉత్తమ విధానాలు, పద్ధతుల గురించి కేటీఆర్ మాట్లాడారు. నగర పాలక సంస్థలకు నిధుల లభ్యత అనేది ఒక పెద్ద చాలెంజ్ అని... మన నగరాలను వేధిస్తున్న సమస్యలను పరిష్కరించడానికి వినూత్నమైన, అందరినీ కలుపుకుపోయే పరిష్కారాలు అవసరమని ఈ సందర్భంగా కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌పై భారాన్ని తగ్గించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రాజెక్టుల గురించి కేటీఆర్ వివరించారు.

# గాడిద దొంగలు కూడా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు




**హైదరాబాద్ :** ఆ గాడిద దొంగ కేసు ఎవరైతే ఎదుర్కొంటున్నరో ఆ ఎమ్మెల్సీ (బల్మూరి వెంకట్) నిన్న ప్రెస్‌మీట్‌లో ఆయనకు స్క్రిప్ట్ ఎవరు రాసిచ్చారో కానీ ఆసక్తికర విషయం చెప్పిండని బీఆర్ఎస్ నాయకుడు పుట్టా విష్ణు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆయననట పది సంవత్సరాలు ప్రతిపక్షంలో పోరాడితే కేటీఆర్ పీఏ ఎవరో, పీఆర్వో ఎవరో ఆయనే గుర్తు పట్టలేదట..అట్లాంటిది పోలీస్ స్టేషన్‌లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఎట్లా గుర్తు పట్టిర్రు అంటడు.. మేం కూడా ఈ గాడిద దొంగ సన్నాసికి అదే చెప్తున్నం. మెడకాయ మీద తలకాయ ఉండి.. తలకాయలో గుజ్జుంటే నువ్వు 10 సంవత్సరాలు రాజకీయంలో ఉండి.. ప్రతిపక్షంలో ఉండి పోరాడితేనే నువ్వు గుర్తు పట్టని కేటీఆర్ పీఏ, పీఆర్వోను ఎవరో బస్తీలో పోరలు డీజే అనుమతి కోసం వచ్చినోళ్లు 15-20 మంది లోపలికి వచ్చి ఇంటరాగేషన్ రూంలో మాస్కులు పెట్టుకొని వాళ్లంతా ఒకేసారి గుర్తు పట్టి దాడిచేస్తారా..? అని అడిగారు.ఒక స్క్రిప్ట్ చెప్పే ముందు ఆ చదివే స్క్రిప్ట్‌లో కూడా ఇది నమ్మశక్యంగా ఉంటుందా..? లేదా..? ప్రజలు నమ్ముతరా.. లేదా.. ? అనే కనీస ఆలోచన కూడా లేకుండా ఏది రాసిస్తే అది చెప్పుడమే.. అంటూ పుట్టా విష్ణు ఫైర్ అయ్యారు. గాడిద దొంగలు, రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేసిన సన్నాసులు కూడా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. పొద్దున్న లేస్తే దూషించడమే పనిగా పెట్టుకున్నారు. ఎన్నికల ముందు దళితులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు, వాటిని అమలు చేయలేక ఇలా ప్రతిపక్షాలను తిట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారు. ఇకనైనా హామీల మీద దృష్టి పెట్టకపోతే ప్రజలే కాంగ్రెస్ నాయకులను ఉరికించి కొడతారని హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో ట్రాఫిక్, కాలుష్యానికి చెక్! నగరానికి నలుదిక్కులా నాలుగు బస్ టెర్మినల్స్

**హైదరాబాద్ :** ఐటీ, భారీ పరిశ్రమలతో పాటు జీసీసీలు ఏర్పాటుకు సైతం హైదరాబాద్ అడ్డాగా నిలుస్తోంది. దీంతో పాటు ఇతర నగరాలతో పోలిస్తే తక్కువ ఖర్చుతోనే నివాసం ఉండటానికి ఆమోదయోగ్యమైన సిటీగా? వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీని వల్ల రాష్ట్రంలోని జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం భారీగా నగరానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతోంది. ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకొని వాహన కాలుష్యాన్ని తగ్గించడం, ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాన్ని అందించేందుకు అవసరమైన ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు నగరం చుట్టూ నాలుగు ఆధునిక బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది.

**ఆధునిక వసతులతో టెర్మినల్స్ ఏర్పాటు**

హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో గాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో బస్సు టెర్మినల్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ఆయన వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రయాణీకులు వేచి ఉండేలా వెయిటింగ్ హాళ్లు, వాహనాలకు పార్కింగ్ సదుపాయాలు సహా ఆధునిక వసతులతో ఈ టెర్మినల్స్‌ను రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు. నగరాన్ని సుస్థిర ప్రజా రవాణా కేంద్రంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గాజులరామారం : ఇక్కడ బస్ టెర్మినల్‌ను ఏర్పాటు కోసం సుమారు 100 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది. శంషాబాద్ : రాజీవ్ గాంధీ అంతర్జాతీ అయ విమానాశ్ర యానికి ప్రజారవాణాను మరింత మెరుగుపరిచేలా అక్కడికి వెళ్లే బస్సుల కోసం శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో 150 ఎకరాలను కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు తగిన అంశాలను పరిశీస్తోంది. ఎల్బీనగర్, ఘట్‌కేసర్ : ప్రయాణికుల రద్దీని తట్టుకునేలా ఎల్బీనగర్, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో నూ ప్రభుత్వం బః టెర్మినల్స్ ఏర్పాటు చేయనుంది. లాస్ట్ మైల్ కనెక్టివిటీహైదరాబాద్ శివారులో బస్ టెర్మినల్స్ వద్ద దిగే ప్రయాణికులు నగరంలోని వివిధ ప్రాంతాలకు సులభంగా చేరుకునేలా లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేస్తారు. ఇందులో భాగంగా సిటీ ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలుతో పాటు ఎంఎంటీఎస్ సేవలను సైతం పూర్తిగా అనుసంధానం చేయనున్నారు. నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రానున్న రోజుల్లో 2,200 సరికొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నారు. వీటి ద్వారా కొత్తగా ఏర్పాటు చేయనున్న టెర్మినల్స్‌ను నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాలతో సమన్వయం చేస్తూ సిటీ బస్సు సేవలు కల్పించనున్నారు. శివార్లకే పరిమితం కానున్న ప్రైవేట్ బస్సులు! హైదరాబాద్‌లో ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులను ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం, రాత్రిపూట పెద్ద సంఖ్యలో రోడ్లపై తిరగడం వల్ల ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం రెండూ పెరుగుతున్నాయని మంత్రి పొన్నం పేర్కొన్నారు. దీనికి పరిష్కారంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల నుంచి వచ్చే అంతర్రాష్ట్ర బస్సులతో పాటు ఇతర జిల్లాల నుంచి నగరానికి వచ్చే బస్సులను కూడా ఇకపై నగరంలోకి ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం యూజర్ ఛార్జీలను వసూలు చేస్తూ ప్రైవేట్ బస్సులను సైతం ఈ టెర్మినల్స్ నుంచే నడిపే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఈ విధానాన్ని అమలు చేస్తే నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు.



# విద్యుత్ శాఖలో సంస్కరణలు తెచ్చిన వ్యక్తి సీఎం చంద్రబాబు



**విజయవాడ, సెప్టెంబర్ 16:** ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. 25 మందికి కారుణ్య నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అన్ని విభాగాలలో కలిపి ఇప్పటి వరకు 359 ఉద్యోగాలను కల్పించామని చెప్పారు. స్పెషల్ కేసు కింద 35 మందిని నియమించామని వెల్లడించారు. రాత్రి, పగలూ పనిచేసే విద్యుత్ శాఖలో సిబ్బంది భద్రత కూడా ముఖ్యమని అన్నారు.దేశం మొత్తం మీద విద్యుత్ సంస్కరణలు తెచ్చిన వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడు అని మంత్రి తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరు లక్షల మంది ఎస్సీ, ఎస్టీలకు సూర్యఘర్ కింద సోలార్ పవర్‌ను అందజేశామని వెల్లడించారు. ఈరోజు ఉద్యోగ నియామక పత్రాలు తీసుకుంటున్న ప్రతి ఒక్కరికీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందనలు తెలియజేశారు.

# ప్రైవేటుకు దీటుగా సర్కారీ బడులు.. నెల్లూరులో ఆధునిక పాఠశాలలను ప్రారంభించిన మంత్రి లోకేశ్



**అమరావతి**రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా నెల్లూరు నగరంలో మరో ముం దడుగు పడింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధులతో అత్యంత ఆధునికంగా అభివృద్ధి చేసిన రెండు ప్రభుత్వ పాఠశాలలను రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి ఆయన నెల్లూరు చేరుకోగా, మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహా పలువురు జిల్లా టీడీపీ నేతలు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.ముందుగా నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చెందిన వీపీఆర్ ఫౌండేషన్ అందించిన రూ.8.3 కోట్ల ఆర్థిక సహకారంతో సమూలంగా ఆధునికీకరించిన ఆర్.ఎస్.ఆర్. మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ నూతన భవనాలను మంత్రి లోకేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగి విద్యార్థులతో ముచ్చటించారు. తరగతి గదులు, ప్రయోగశాల లు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, మధ్యాహ్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు. బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు.కార్పొరేట్ హంగులతో ఆర్ఎస్ఆర్ స్కూల్‌వీపీఆర్ ఫౌండేషన్ నిధులతో రెండు అంతస్తుల్లో నిర్మించిన ఈ పాఠశాలలో మొత్తం 43 తరగతి గదులను అందుబాటులోకి తెచ్చారు. డిజిటల్ బోధన కోసం ప్రతి గదిలో ఎల్ఈడీ స్క్రీన్లు, ఆధునిక బెంచీలు ఏర్పాటు చేశారు. కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విద్యార్థులకు ప్రయోగాత్మక, సాంకేతిక విద్య అందించేందుకు ప్రత్యేకంగా కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లను సిద్ధం చేశారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ఆర్ట్, మ్యూజిక్, డ్యాన్స్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేయడం విశేషం.చదువుతో పాటు క్రీడలకు కూడా పెద్దపీట వేస్తూ పాఠశాలలో ఎకరం విస్తీర్ణంలో విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. ఇందులో ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులతో పాటు సుమారు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సింథటిక్ కోర్టును, అవుట్‌డోర్ జిమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. అనంతరం మూలపేట 39వ డివిజన్‌లో రూ.13.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునికీకరించిన దేవిరెడ్డి శారద (డీఎస్ఆర్) ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాలను కూడా లోకేశ్ ప్రారంభించారు.ఫ లితాలపై దృష్టి పెట్టండి: మంత్రి లోకేశ్ పాఠశాలల ప్రారంభోత్సవం అనంతరం, ఆర్.ఎస్.ఆర్. పాఠశాల పనితీరుపై ప్రధానోపా ధ్యాయుడు, ఇతర అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు. కేవలం భవనాలు నిర్మిస్తే సరిపోదని, విద్యాసృజనాత్మకతను వెలికితీసేం దుకు ఆర్ట్, ప్రమాణాలు, ఫలితాలు కూడా మెరుగుపడాలని స్పష్టం చేశారు. గతేడాది పదో తరగతిలో కేవలం 60.19 శాతం ఉత్తీర్ణత మాత్రమే నమోదవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల హాజరు, ఎన్‌రోల్‌మెంట్ ఎందుకు తగ్గుతున్నాయని ఆరా తీశారు. ప్రైవేట్ పాఠశాలలతో పోటీపడి ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పి.శరణి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో కొత్త శకం.. మ్యూజియం నుంచి యాప్ వరకు సీఎం చంద్రబాబు ప్రారంభోత్సవాలు

తిరుమలలో రెండో రోజు పర్యటిస్తున్న సీఎం చంద్రబాబు
శ్రీ వేంకటేశ్వర మ్యూజియంను ప్రారంభించనున్న సీఎం
భక్తుల భద్రత కోసం ఎల్ఐసీతో కలిసి గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం పర్యావరణ పరిరక్షణకు 32 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు
యాత్రికుల వసతి కోసం అందుబాటులోకి 'నందకం' యాప్ సీఎం చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆధ్వర్యంలో చేప ట్టిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను నేడు ప్రార ంభించనున్నారు. భక్తుల భద్రత, సౌకర్యాలే లక్ష్యంగా ఈ ప్రాజెక్టులను అందుబాటులోకి తెనున్నారు.ఇందులో భాగంగా శ్రీవారి విశేషాలు, తిరుమల విశిష్టతను భక్తులకు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన శ్రీ వేంకటేశ్వర మ్యూజియంను సీఎం ప్రారంభించనున్నారు. సుమారు లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో, 4 అంతస్తులతో నిర్మించిన ఈ మ్యూజియంలో 14 గ్యాలరీలు, 8,000కు పైగా ప్రదర్శనలు ఉన్నాయి. దీంతో పాటు తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎల్ఐసీతో కలిసి టీటీడీ తీసుకొచ్చిన గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాన్ని కూడా ఆయన ప్రారంభించనున్నారు.దర్శనం కోసం గంటల తరబడి వేచి ఉండే భక్తుల కోసం 'తిరుమల హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్' కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1లో ఇమ్మెర్సివ్ థియేటర్‌తో పాటు లైవ్ మెడిటేషన్ కార్యక్రమాలను



ఇందులో ప్రసారం చేయనున్నారు. యాత్రికుల వసతి గదుల కోసం రూపొందించిన 'నందకం యాప్'ను కూడా ముఖ్యమంత్రి లాంచ్ చేయనున్నారు.పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ తిరుమల ఘాట్ రోడ్లలో నడిపేందుకు 32 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి రానున్నాయి. రిలయన్స్ సంస్థ 25 బస్సులు, భారత్ బయోటెక్ 7 బస్సులను టీటీడీకి విరాళంగా అందించాయి. ఈ బస్సులను సీఎం జెండా ఊపి ప్రారంభించనున్నారు.శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా రహదారి భద్రతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులోభాగంగా భక్తుల సురక్షిత ప్రయాణానికి రవాణా, పోలీస్ శాఖల అధికారులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులపై రవాణా శాఖ అధికారులు విస్తృత నిఘాపెంచారు. డ్రైవర్ల నిద్రమత్తు, అలసటను నివారించేందుకు టోల్‌గేట్ల వద్ద 'స్టాప్ అండ్ వాష్' కార్యక్రమం చేపట్టారు.పదిరోజుల్లో 61 కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సులను తనిఖీ చేస్తున్నట్లు డీటీవో కొర్రపాటి మురళీ మోహన్ తెలిపారు. బస్సులను తనిఖీ చేసి రూ.6 లక్షల జరిమానా వసూలు చేశామని వెల్లడించారు. నిద్రమత్తుతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరుగుతాయని డ్రైవర్లకు అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎంవీఐలు శ్రీనివాసరావు, అతికానాజ్, సుబ్రహ్మణ్యం, దామోదర్ నాయుడు, మోహన్ కుమార్, రమణ నాయక్ పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల్లో భక్తులకు ఫ్రీ దర్శనం.. దుర్గగుడి పాలకమండలి కీలక నిర్ణయం



**విజయవాడ, సెప్టెంబర్ 16:** విజయవాడ దుర్గగుడి పాలకమండలి సమావేశం ముగిసింది. మొత్తం 25 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం పాలకమండలి చైర్మన్ బొర్రా గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. దసరా సందర్భంగా గతంలో చర్చ జరిగిన అంశాలు ఈరోజు చర్చకు వచ్చినట్లు తెలిపారు. గతంలో కంటే ఈసారి ఇంకా ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అమ్మవారి ఆలయం తరఫున కాణిపాకం వినాయకుడికి పట్టువస్త్రాలు సమర్పించినట్లు తెలిపారు. దసరా ఉత్సవాలకు ఇచ్చే కాంట్రాక్టర్లకు గత అనుభవం ఉందా? లేదా? అనేది పరిశీలించిన తర్వాత కాంట్రాక్ట్ ఇస్తామన్నారు.గత దసరాకి పాలకమండలి లేదని.. కానీ ఈసారి దసరా ఏర్పాట్ల పరిశీలన కోసం పాలకమండలి సభ్యులను నియమించనున్నట్లు బొర్రా గాంధీ తెలిపారు. విద్యుత్, క్యూ లైన్లు, పెయింటింగ్ ప్రతిదీ పరిశీలిస్తామన్నారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తామన్నారు. ఈసారి పోలీసులు తక్కువగా ఉండే విధంగా చూస్తామని తెలిపారు. ఈఏడాది ఆర్జిత సేవలను కొత్తగా నిర్మాణం చేసుకున్న భవనంలో నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఆర్జిత సేవకు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోనున్నట్లు పాలకమండలి చైర్మన్ బొర్రా గాంధీ తెలిపారు.

# సొంత పార్టీ నేతలపై తమ్మినేని కుమారుడు చిరంజీవి నాగ్ సంచలన వ్యాఖ్యలు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 16 :** వైసీపీ నేతలపై మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం కుమారుడు చిరంజీవి నాగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తమ్మినేని సీతారాం రాజకీయ జీవితానికి ఫుల్‌స్టాప్‌లు ఉండవని, కామాలు మాత్రమే ఉంటాయని తెలిపారు. తమ్మినేనిపై మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ చేసిన వ్యాఖ్యలు జిల్లా పార్టీ అధ్యక్షుడు కనీసం ఖండించకపోవడం అమానుషమని పేర్కొన్నారు. గతంలో ఎచ్చెర్ల నియోజకవర్గంలో ధర్మాన నుంచి కిరణ్‌ను కాపాడింది సీతారం కాదా. ! అని ప్రశ్నించారు.తమ్మినేని, కూన రవికుమార్ మధ్య రాజకీయ ఒప్పందం ఉందంటూ వైసీపీ నేతలే వ్యాఖ్యలు చేయటం ఏంటి..? అని చిరంజీవి నాగ్ నిలదీశారు. ఈ అంశంపై వైసీపీ జిల్లా కీలక నేతలు ధర్మాన సోదరులు, కుంభ రవిబాబు, భూడి ముత్యాల నాయుడు మాట్లాడక పోవడం దారుణమని అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే శ్రీకాకుళం జిల్లాలో త్వరలో జరిగే ఎన్నికల్లో వైసీపీ ఒక్క సీటు కూడా గెలవదని చెప్పుకొచ్చారు.సీతారాం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వివక్షత చూపలేదని చిరంజీవి నాగ్ అన్నారు. జిల్లాలో ఒకే కులం కోసం పార్టీ ముందుకు పోతుందని ప్రజలు చర్చించుకుంటున్నారని చెప్పారు. చింతాడ రవి వైసీపీ ఆమదాలవలస అభ్యర్థిగా ఉంటారో లేదోనని నేతల్లో అభద్రత ఉందని తెలిపారు. వైసీపీ అధిష్ఠానం శ్రీకాకుళం జిల్లా నాయకత్వ తీరుపై ఓ సర్వే చేయాలని చిరంజీవి నాగ్ కోరారు.

# తిరుమల బ్రహ్మోత్సవాలు – వైభవంగా శ్రీవారి చిన్నశేష వాహన సేవ

**తిరుమల:** తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజు చిన్నశేష వాహనం వైభవంగా సాగింది. మలయప్పస్వామి ఐదు తలల చిన్నశేష వాహనంపై పాండురంగస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవిందనామ స్మరణ మధ్య తిరువాడ వీధుల్లో విహరించారు. దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని వాహనసేవలో పాల్గొని స్వామి వారికి కర్పూర హారతులు సమర్పిం చారు.ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు: చిన్నశేష వాహనసేవ సందర్భంగా తిరుమలలో వివిధ రాష్ట్రాల కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శ్రీ మలయప్పస్వామివారు దేవేరులతో కలిసి చిన్నశేష వాహనంపై



తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. స్వామివారి వాహనసేవకు ముందు దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమతమ సంప్రదాయ కళారూ పాలను భక్తి, సంగీతం, నృత్య సమ్మేళనంతో ప్రదర్శించి భక్తులను పరవశింపజేశారు.ఈ సందర్భంగా 9 రాష్ట్రాలకు చెందిన 20 కళాబృందాల నుంచి 539 మంది కళాకారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, పశ్చిమబెంగాల్, అస్సాం, మహారాష్ట్ర, పుదుచ్చేరి, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ ప్రాంతాల కళా సంప్రదాయాలను తిరుమలలో ఆవిష్కరించారు. రాత్రి 7 గంటలకు హంస వాహనసేవ జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో భాగమైన సీఎం: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల సంద ర్భంగా మంగళవారం సాయంత్రం కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి సీఎం హోదాలో 15వ సారి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో సీఎంకు పండితులు వేదాశీర్వచనం అందించారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో రవిచంద్ర స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. మరోవైపు తిరుమలలో మలయప్పస్వామి బ్రహ్మోత్సవాలు వైభంగా జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, కుటుంబ సభ్యులు పెద్దశేష వాహన సేవలో పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ: తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు జరగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సోమవారం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఇందులో భాగంగా శ్రీవారి తరఫున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు.

# రేపల్లె నేత మోపిదేవి శ్రీనివాసరావును సస్పెండ్ చేసిన జగన్

**అమరావతి:**ఐదు నెలల క్రితమే వైసీపీలో చేరిన శ్రీనివాసరావుబాపట్ల జిల్లా పార్టీలో గ్రూపు రాజకీయాలు నడుపుతున్నారని ఆరోపణలు
గత ఎన్నికల్లో రేపల్లె నుంచి ఓడిపోయిన శ్రీనివాసరావురేపల్లె నియోజకవర్గానికి చెందిన సీనియర్ నేత మోపిదేవి శ్రీనివాసరావును పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ వైసీపీ అధినేత జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఐదు నెలల క్రితమే (గత మే నెలలో) శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీని వీడి తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. అత్యల్ప కాలంలోనే సస్పెన్షన్ వేటు పడటం బాపట్ల జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర



చర్చనీయాంశమైంది.గత అసెంబ్లీ ఎన్నికల్లో రేపల్లె నియోజకవర్గం నుంచి పోటీ చేసి శ్రీనివాసరావు ఓటమిపాలయ్యారు. అయితే, వైసీపీలోకి వచ్చినప్పటి నుంచి స్థానిక వైసీపీలో సమాంతర గ్రూపు రాజకీయాన్ని నడుపుతున్నా రనే ఆరోపణలు వచ్చాయి. రాబోయే ఎన్నికల్లో రేపల్లె ఎమ్మెల్యే టికెట్ తనకే ఖరారైందంటూ నియోజకవర్గంలో ప్రచారం చేసుకోవడంపై స్థానిక కేడర్ అధిష్ఠానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. మరొకవైపు వర్గపోరు ప్రోత్సహించే నేతలను ఉపేక్షించకూడదనే ఉద్దేశంతోనే జగన్ ఈ కఠిన నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# నిరుద్యోగులకు మరో గుడ్‌న్యూస్‌పోలీసుశాఖలో 2,050 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



**అమరావతి** :ఏపీ పోలీసు శాఖలో కొలువుల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది. పోలీసు శాఖలో 2,050 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. 378 ఎస్సై, 11వందల 56 కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది. ఎస్సై సివిల్ విభాగంలో 253 పోస్టులు, ఎస్సై ఏఆర్ విభాగంలో 116, ఎస్పీఎఫ్ విభాగంలో 9 ఎస్సై పోస్టులకు నోటిఫికేషన్ జారీ అయ్యింది.ఎస్సై విభాగంలో కమ్యూనికేషన్ 50, పీటీవో 10 పోస్టులకు నోటిఫికేషన్ వచ్చింది. కానిస్టేబుల్ విభాగంలో సివిల్, ఏఆర్, ఫైర్, జైలు శాఖకు సంబంధించి 1,156 పోస్టులు భర్తీకి ప్రకటన విడుదల చేశారు. కానిస్టేబుల్ విభాగంలో 542 సివిల్, 285 ఏఆర్, 158 ఫైర్ పోస్టులు ఉన్నాయి. జైలు వార్డెన్ పురుషులు-150, జైలు వార్డెన్ స్త్రీలు-21 పోస్టులకు చేశారు. పీటీవో విభాగంలో 15 మెకానిక్స్ ,198 డ్రైవర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేశారు. కానిస్టేబుల్ విభాగంలో 43 సైంటిఫిక్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల అయ్యింది. సైంటిఫిక్ విభాగంలో 10 ఫిజిక్స్, 13 కెమిస్ట్రి, 20 బయోలజీ పోస్టులకు నోటిఫికేషన్ చేశారు. త్వరలో రాత పరీక్ష తేదీల వివరాలను వెల్లడించనున్నారు.

Printed, Published & Owned by Rachakonda Printers & Publication's at P. Mahesh Goud Office address :-Dwaraka nagarRoad no:6 Plot : 101500079 RR dist, Hyderabad TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H. No:- 5-2-396 Venkateshwara colony Saheb nagar Rangareddy 500070 TELANGANA STATE. EDITOR : P. Mahesh Goud 9908 502 602 , PRGI NO:- TGTEL/26/A6429. EMAIL: youvavelugu@gmail.com https://epaper.yuvavelugu.com